క్లుప్తంగా

టీఎస్‌యూటీఎఫ్ మహాసభలను జయప్రదం చేయాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో ఈ నెల 13, 14 తేదీల్లో నిర్వహించే టీఎస్ యూటీఎఫ్ 5వ మహాసభలను జయప్రదం చేయాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు గంగాధరరావు అన్నారు. చిలప్‌చెడ్ మండలం చండూర్ ఉన్నత పాఠశాల ఆవరణలో యూటీఫ్ కార్యవర్గ సభ్యులు మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి విఠల్, సత్యనారాయణ, మోహన్, శ్యాంసుందర్, వసంత, ఉషారాణి, చందర్ పాల్గొన్నారు.

రెడ్డిపల్లి పాఠశాలలో స్వయంపాలన

నర్సాపూర్ రూరల్: మండలంలోని రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. హెచ్ ఎంగా పవిత్ర రెడ్డి, డీఈఓగా జస్వంత్ ఎస్ఓగా గౌతమ్ గౌడ్, ఎంఈఓగా శివకుమార్, ఉపాధ్యాయులుగా వందన, శరణ్య, అంజు, వాసు, వేణు, సాయిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనురాధ, వెంకటేశం, రాధిక, శ్రీనివాస్ గౌడ్, వాణి, ప్రదీప్ రెడ్డి, కనకరాజు, లక్ష్మి పాల్గొన్నారు, హెచ్ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.

హరితహారం టార్గెట్ పూర్తి చేయాలి

శివ్వంపేట(నర్సాపూర్): హరితహారంలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ పూర్తి చేయాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని మండల ప్రత్యేక అధికారి నర్సయ్య, ఎంపీడీఓ నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం వివిధ శాఖల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన నర్సరీల్లో 10 వేల మొక్కలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఏపీఓ అనీల్‌కుమార్ పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ నిబంధనలు పాటించాలి



కోళాపల్లి వద్ద జాతీయ రహదారి భద్రత వారోత్సవాల ప్రతిజ్ఞ

పెద్దశంకరంపేట(మెదక్): జాతీయ రహదారి నిబంధనలను ప్రతీ ఒక్కరూ పాటించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారి కేస్‌రెడ్డి మధుకర్‌రెడ్డి అన్నారు. బుధవారం జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కోళాపల్లి వద్ద వాహనదారులు, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. అనంతరం భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కెఎస్ఆర్ పెద్దశంకరంపేట ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్‌రెడ్డి, ఏఎస్ఐ అశోక్, ఖాజా మొయినోద్దీన్ జహంగీర్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీని అందజేస్తున్న రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

మనోహరాబాద్(తూప్రాన్): కిడ్నీ వ్యాధితో నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధితుడికి ప్రభుత్వం ఎల్‌ఓసీ మంజూరు చేసింది. ఈ ఎల్‌ఓసీని రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుదన్నారు. వారి సంక్షేమం కోసం ఎన్నో పథకాలను సీఎం ప్రవేశపెట్టారన్నారు. కాగా మండలంలోని కూచారం గ్రామానికి చెందిన సాహెబ్‌రావు కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చులకు సాయం చేయాలని కుటుంబ సభ్యులు వంటేరు ప్రతాప్‌రెడ్డిని కోరారు. వెంటనే ఆయన స్పందించిన సీఎం సహాయ నిధి నుంచి రూ 2.50 లక్షల విలువైనఎల్‌ఓసీని కొంపల్లిలో ఆయన నివాసంలో అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కిడి నరేందర్‌రెడ్డి, నాయకులు పురం రవి, దాసరి నరేశ్, కాళీదాసన్, చింతల రవి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

టేక్మాల్(మెదక్): యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎంపీపీ చింతా స్వప్నరవి అన్నారు. బుధవారం టేక్మాల్ పాఠశాల ఆవరణలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు యువజన వారోత్సవాల్లో భాగంగా ఏఎస్ఐలు తుక్కయ్య, దయానంద్‌ల ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడలను ప్రారంభించారు. కుసంగి టీం ప్రథమ, టేక్మాల్ మోడల్‌స్కూల్ టీం ద్వితీయ స్థానంలో నిలవగా, వారికి బహుమతులు అందజేశారు. సర్పంచ్ నాయికోటి సుప్రజా భాస్కర్, ఎంపీటీసీ సభ్యురాలు నిమ్మవాణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరప్ప, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్, ఏడీఏ రాంప్రసాద్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు శ్రీధరాచారి, పులి సత్యం సంగమేశ్వర్‌గౌడ్, అవినాష్, పీఈటీ నర్సింలు పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాలి

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న సునీతారెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): పిల్లలు తల్లితండ్రుల నమ్మకాని నిలబెడుతూ సంస్కృతీ, సంప్రదాయాలు, విలువల్ని కాపాడాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన చిలప్‌చెడ్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏఆర్.ఎడ్యుకేషన్ సొసైటీ, మహిళా కమిషన్ ఆధ్వర్యంలో సీడీపీఓ హేమభార్గవి, ఎంపీపీ వినోదరెడ్డి , సర్పంచ్ లక్ష్మీరెడ్డి సమక్షంలో లింగ వివక్ష రహిత సమాజం, బాల్య వివాహాలు, మహిళా చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర వాటిపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమానికి సునీతారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆడపిల్లలకు మగవారితో సమానంగా జీవించే హక్కు ఉందని, వారి హక్కులు భంగం కలిగించకూడదన్నారు. బాల్య వివాహాలు నిర్మూలించే విధంగా మండలంలో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. మహిళలకు ఏమైనా దాడులు, సమస్యలు ఎదురైతే 181, లేదా 1098కు కాల్ చేయాలన్నారు. అనంతరం చిలప్‌చెడ్ వీధుల్లో విద్యార్థులతో కలసి లింగవివక్ష రహిత సమాజంపై ర్యాలీ నిర్వహించారు.

కేజీబీవీలో రక్తహీనతపై అవగాహన..

మండలంలోని చిట్కుల్ శివారులో కేజీబీవీ విద్యార్థులకు పౌష్టికాహారం, రక్తహీనత నిర్మూలన, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అమ్మాయిలు ఆపద సమయాల్లో తమను తాము ఎలా కాపాడుకోవాలో సునీతారెడ్డి వివరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ, జిల్లా విద్యాధికారి రమేశ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, మహిళా శక్తి కేంద్రం సిబ్బంది సంతోష, ఆయా మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సంతోషి మాత, అంజమ్మ, ఏఆర్ఈఎస్ ఎన్‌జీఓ సునీత, ఎంపీడీఓ శశిప్రభ, కేజీబీవీ ఎస్ఓ రుబీనా పర్వీన్, పీఏసీఎస్ చైర్మన్ ధర్మారెడ్డి, మండల రైతు సమన్వ కర్త రాజిరెడ్డి, చిట్కుల్ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సుభాష్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ అనీలా

పెద్దశంకరంపేట(మెదక్): ఈ నెల 18 నుంచి చేపట్టనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ అనీలా అన్నారు. బుధవారం పెద్దశంకరంపేటలోని ప్రభుత్వాస్పత్రిలో వైద్యసిబ్బందితో కంటి వెలుగుపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న వారిని గుర్తించి ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసే కంటి వెలుగు శిబిరంలో చికిత్సలు అందించేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు సారిక, హెచ్ఈ శ్రీదేవి, ఎంపీహెచ్ఈఓ యాదయ్య, పీహెచ్ఓ సంపూర్ణ, సిబ్బంది భూమయ్య, వెంకటేశం, రామ్మోహన్, శివ పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును విజయవతం చేయాలని ఎంపీపీ పురం నవనీతరవి పిలుపు ఇచ్చారు. బుధవారం మనోహరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగు పథకంపై ఎంపీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు కంటి పరీక్షలు చేయించాలన్నారు. అవసరమైన వారికి కంటి చికిత్సలు, కంటి అద్దాలు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

త్రీఫేస్ కరెంట్ సరఫరాలో సమయపాలనేదీ?

టేక్మాల్(మెదక్): రైతులకు అందించే త్రీ ఫేస్ కరెంట్ సరఫరాలో సమయపాలన పాటించడం లేదని టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంగమేశ్వర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన టేక్మాల్‌లో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గొప్పలు చెప్పడం సిగ్గుచేటన్నారు. యాసంగి సీజన్ ప్రారంభమై వరినాట్లు జోరందుకున్న సమయంలో విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు.

తునికి నల్లపోమ్మదేవిని దర్శించుకున్న ఎమ్మెల్సీ రాజు



పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కౌడిపల్లి(నర్సాపూర్): తునికి నల్లపోచమ్మదేవిని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం తునికి వచ్చిన సందర్భంగా ఆలయ అధికారులు వెంకట్‌రెడ్డి, పూజారులు శివ్వప్ప, రాజేశ్ స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి పూజలు చేశారు.

ఆలయ నిర్మాణానికి సహకరిస్తా



నిర్మాణ పనుల వద్ద ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, పక్కన చైర్‌పర్సన్ సునీతారెడ్డి ఇతర నాయకులు

నర్సాపూర్: పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయానికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆలయ నిర్మాణం పనులలో భాగంగా స్లాబ్ వేయగా, ఆయన మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పలువురు అయ్యప్పభక్తులతో కలిసి పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు సహకరిస్తానన్నారు. పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అశోక్‌గౌడ్, రాజుయాదవ్, శ్రీధర్‌గుప్తా, వెంకట్‌రెడ్డి, శేఖర్, మన్సూర్, సుధీర్‌రెడ్డి, భిక్షపతి, నగేష్, ఆంజనేయులుగౌడ్, సాగర్, కరుణాకర్‌రెడ్డి, దేవగౌడ్ నాగరాజు, వేణుచారి పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు



పెద్దశంకరంపేట(మెదక్): ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

పెద్దశంకరంపేట(మెదక్): పేటలో ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి గురువారం బహుమతులు అందజేస్తామని ఏబీవీపీ మండల అధ్యక్షుడు బి.శేషు తెలిపారు. కార్యక్రమంలో సంస్కార్ విద్యాలయం కరస్పాండెంట్ సీతారామారావు, రాజేశ్వరి, గాండ్ల సర్వేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో బుధవారం ఆడపిల్లలకు, మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు గాలిపటాల తయారీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు, ఆడపిల్లలకు, మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సరస్వతీ విద్యా పీఠం జిల్లా సభ్యురాలు మిట్టపల్లి సవిత హాజరయ్యారు. కార్యక్రమంలో పాఠశాల సమితి కార్యదర్శి చోళ పవన్‌కుమార్, సమితి అధ్యక్షుడు మెంగని నారాయణ, కోశాధికారి మాంకాల అశోక్, గాంధీనగర్ పాఠశాల సమితి అధ్యక్షుడు కులకర్ణి నర్సింగరావు, ప్రధానాచార్యులు సుధారాణి, ఆచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

నర్సాపూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలతో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంపై జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడి చేపట్టే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త, నాయకుడు సన్నద్ధమై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ ఆంజనేయులుగౌడ్, మల్లేష్, రవీందర్‌రెడ్డి, రిజ్వాన్, సురేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ నేడు పేటలో 2కె రన్

పెద్దశంకరంపేట(మెదక్): జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దశంకరంపేటలో గురువారం 2కె రన్ నిర్వహిస్తున్నట్టు ఎస్ఐ బాలరాజు తెలిపారు. పోలీస్‌స్టేషన్ నుంచి 2 కె రన్ నిర్వహిస్తామని, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.

◆ నేడు రక్తదాన శిబిరం

నర్సాపూర్: జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్టు సీఐ షేక్‌లాల్‌మధార్, ఎస్ఐ గంగరాజు తెలిపారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో చేపట్టే ఈ రక్తదాన శిబిరంలో యువత పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

◆ క్రీడలపై ఆసక్తి చూపాలి

రేగోడ్(మెదక్): జాతీయ యువజన క్రీడోత్సవాల సందర్భంగా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల స్థాయి వాలీబాల్, షటిల్, చెస్ టోర్నమెంట్‌ను ఎస్ఐ సత్యనారాయణ ప్రారంభించారు. వాలీబాల్ టోర్నీలో మొదటి బాల్ కొట్టి యువతను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లయ్య, సర్పంచ్ నర్సింహులు, స్థానికులు పాల్గొన్నారు.

◆ కబడ్డీ పోటీ విజేత పాపన్నపేట

పాపన్నపేట(మెదక్): యువజన దినోత్సవం పురస్కరించుకొని పాపన్నపేటలో రెండురోజుల పాటు నిర్వహించిన కబడ్డీ పోటీల్లో పాపన్నపేట జట్టు విజేతగా నిలిచింది. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలు విజేతగా నిలిచిన పాపన్నపేటకు బుధవారం రూ.5 వేలు, ద్వితీయ స్థానం పొందిన రాజ్యాతండాకు జట్టుకు రూ.2,500 అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ్, సర్పంచ్‌లు గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, హెచ్ఎం, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

◆ టీయూపీఎస్ కార్యవర్గం ఎన్నిక

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని ఫైజాబాద్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం తపస్ జిల్లా అధ్యక్షుడు జిడ్డు ఎల్లం ఆధ్వర్యంలో చిలప్‌చెడ్ మండల టీయూపీఎస్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తపస్ మండల అధ్యక్షుడిగా ఈగ కృష్ణమూర్తి, కార్యదర్శిగా శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. అనంతరం ఫైజాబాద్, గౌతాపూర్ ఉన్నత పాఠశాలల ఆవరణలో తపస్ నూతన కేలండర్‌ను ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తారాసింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ రేపు 'కంటి వెలుగు'పై అవగాహన సదస్సు

కౌడిపల్లి(నర్సాపూర్): ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ భారతి, ఎంపీపీ డలావత్ రాజునాయక్ తెలిపారు. ఈ నెల 18 నుంచి కార్యక్రమం ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ఈ నెల 13న ఉదయం 10.30 గంటలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని, ఎమ్మెల్యే మదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు.

◆ సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రమైన చేగుంటకు చెందిన సోమ సత్యనారాయణకు టీఆర్ఎస్ జిల్లా నాయకుడు రాజిరెడ్డి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును బుధవారం అందజేశారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి చొరవతో సీఎంఆర్ఎఫ్ కింద రూ.24 వేలు మంజూరయ్యాయి. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

◆ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

నర్సాపూర్: పేదల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పలు పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. పలువురు లబ్ధిదారులకు బుధవారం ఆమె సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. అస్వస్థతకు గురై చికిత్స చేయించుకున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో మేలు చేస్తుందన్నారు. పట్టణానికి చెందిన సల్మాన్‌ఖాన్, రెడ్డిపల్లికి చెందిన వీరస్వామిలకు చెక్కులను సునీతారెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్, బీఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, లలిత, జితేందర్‌రెడ్డి , వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజుగౌడ్, మహ్మద్, సేనాపతి, రాకేష్‌గౌడ్, జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ ఎంపీ ప్రభాకర్‌రెడ్డికి జ్ఞాపిక అందజేత

తూప్రాన్: మండలంలోని మల్కాపూర్ గ్రామస్తులు బుధవారం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి 341వ స్వచ్ఛ భారత్ మెమొంటోను అందజేసినట్లు పేర్కొన్నారు. తమ గ్రామంలో ప్రతి ఆదివారం యువత, పంచాయతీ పాలకవర్గం సభ్యులు కలిసి స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్నాట్లు తెలిపారు. ఈ క్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, డీపీఓ సాయిబాబాకు మెమొంటోలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహాదేవి, ఉప సర్పంచ్ ఆంజనేయులుగౌడ్, స్వామి, కరుణాకర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ మన ఊరు–మనబడి పనుల పరిశీలన

కొల్చారం(నర్సాపూర్): మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి మండల పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో చేపట్టిన మన ఊరు–మన బడి పనులను బుధవారం ఎంఈఓ నీలకంఠం పరిశీలించారు. పనులను నాణ్యతతో, త్వరగా పూర్తి చేయాలని అక్కడి సిబ్బందికి సూచించారు. మండలంలో ఎంపిక కాబట్టి పాఠశాలల్లో ఈ నెల ఆఖరి వరకు పనులు పూర్తవుతాయని తెలిపారు.

◆ నిరుద్యోగ యువకుల వినూత్న నిరసన

కొల్చారం(నర్సాపూర్): మండలం చిన్నఘనపూర్ ఐఎంఎల్ డిపోలో హమాలీ పని కల్పించాలంటూ అక్కడి గ్రామానికి చెందిన యువకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 94వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో భాగంగా వినూత్నరీతిలో దున్నపోతుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువకులు మాట్లాడుతూ.. మరింత మంది డిపో హమాలీలుగా పని చేసేందుకు అవకాశం ఉన్నా, ఆ స్థాయిలో పని లేదంటూ పైఅధికారులకు తప్పుడు నివేదికలు ఇస్తున్నారంటూ, ఇది నిరుద్యోగ యువకులను మోసం చేయడమేనంటూ మండిపడ్డారు.

◆ రుణాలు చెల్లించాలని నోటీసులు



చేగుంట(తూప్రాన్): వ్యవసాయం కోసం తీసుకున్న రుణాలను తక్షణమే చెల్లించాలని జిల్లా సహకార బ్యాంకు నార్సింగి మండల పెద్దతండా రైతులకు నోటీసులు పంపింది. నార్సింగి సహకార సంఘం తరపున పెద్దతండాకు చెందిన రైతులు రుణాలు తీసుకున్నారు. వారంతా ఈనెల 15 లోగా చెల్లించాలని నోటీసులను పంపించినట్లు రైతులు వాపోయారు. పెద్ద తండాకుఐ చెందిన ధూలీ, సత్తయ్య , సావిత్రి, శంకర్, కిషన్‌తో పాటు మరికొందరు రైతులకు నోటీసులు అందించారు. దీంతో పెద్దతండాకు చెందిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయంలో చేగుంట సహకార బ్యాంకు మేనేజర్ శశికాంత్‌రెడ్డిని వివరణ కోరగా చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్న రుణాలకు సంబంధించి నోటీసులను పంపించినట్లు ఆయన తెలిపారు.

పార్టీలకతీతంగా గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలి



ఇబ్రహీంపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

చేగుంట(తూప్రాన్): పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే రఘునందన్‌రావ్ అన్నారు. బుధవారం మండలంలోని ఆరు గ్రామాల్లో ఎమ్మెల్యే అభివృద్ధి నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఆయన ప్రారంభించారు. ఇబ్రహీంపూర్ గ్రామంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా నాయకులు పని చేయాలని పిలుపునిచ్చారు. దుబ్బాక నియోజకవర్గంలోని అభివృద్ధి కోసం ఇటీవల ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసినట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భూపాల్, నాయకులు గోవింద్, గణేశ్, రవికుమార్, రఘువీర్‌రావు, నాగభూషణం,సంతోష్ రెడ్డి, బీజేపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను అడ్డుకోవడం లేదని...

వార్డు సభ్యురాలి రాజీనామా



ఎంపీడీఓ భారతికి రాజీనామా పత్రం అందజేస్తున్న శ్యామల

కౌడిపల్లి(నర్సాపూర్): గ్రామంలో అక్రమ కట్టడాలను సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి చెప్పినా ఆపడం లేదన్న మనస్తాపంతో ఓ వార్డుసభ్యురాలు రాజీనామా చేశారు. మండలపరిధిలోని వెల్మకన్న గ్రామ పంచాయతీ ఆరవ వార్డుసభ్యురాలు శ్యామల వెంకట్రాములు బుధవారం తన వార్డు మెంబర్ పదవికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని ఎంపీడీఓ భారతికి అందచేశారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ గ్రామంలో అక్రమంగా ఇళ్లు నిర్మిస్తుండగా, అడ్డుకోవాలని పలుమార్లు ఇన్‌చార్జ్ సర్పంచ్ కాజిపేట రాజేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డికి చెప్పినా వారు పట్టించుకోలేదన్నారు. ఈ విషయమై ఇన్‌చార్జ్ సర్పంచ్ రాజేందర్ మాట్లాడుతూ అక్రమ కట్టడాల నిర్మూలనకు కోర్టుకు వెళ్లామన్నారు. మరో ఇంటివిషయంలో పంచాయతీ అనుమతి ఇవ్వలేదన్నారు. కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ అక్రమ కట్టడాలపై ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం



జవాన్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న సునీతారెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండల పరిధిలోని గూడూరుకు చెందిన పంచాయతీ కార్యదర్శి అశోక్, చెండి గ్రామానికి చెందిన పుల్లగూర్ల అనసూజ, పెద్దగొట్టిముక్ల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ మధుసూదన్‌రెడ్డి భార్య హారతిరెడ్డి బ్రెయిన్‌డెత్‌తో మృతిచెందారు. బుధవార బాధిత కుటుంబాలను పరామర్శి ఆమె ఓదార్చారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అదుకునేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీనివాస్‌గౌడ్, చంద్రకళ, అశోక్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులు యాదగౌడ్, హన్మంత్‌రెడ్డి, లాయక్, మహేందర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, శ్రీశైలం, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



నర్సాపూర్ : ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు శ్రద్ధతో చదవాలని విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ హితవు పలికారు. నర్సాపూర్‌లోని శ్రీవిష్ణు ఉన్నత పాఠశాలలో బుధవారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వైస్ చైర్మన్ మాట్లాడుతూ తమ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్ని విద్యా సంస్థల్లో ఉత్తమ విద్యను అందించేందుకు కృషి చేయడంతో పాటు మంచి వసతులు కల్పిస్తున్నామన్నారు. వార్షికోత్సవంలో భాగంగా పలువురు విద్యార్థుల నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో బీవీరాజు ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, వైపర్ కాలేజీ డాక్టర్ రమేశ్, పాఠశాల ప్రిన్సిపాల్ జామి, వైస్ ప్రిన్సిపాల్ విశ్వనాథ్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.